




# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | గురువారం 19 ఫిబ్రవరి 2026

సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 6 గురువారం 19 ఫిబ్రవరి 2026

## ముస్లిం సోదర సోదరీ మణులకు మంత్రి రంజాన్ శుభాకాంక్షలు.

- రంజాన్ ఆధ్యాత్మిక సందేశం సమాజంలో సౌహార్ధతను పెంపొందించాలి.
- ఉపవాస దీక్షలు ఆధ్యాత్మిక చైతన్యానికి మార్గం.
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

**ధర్మవరం ఫిబ్రవరి 18, సీమ వార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. పవిత్రత, సహనం, దానం, సేవాభావం, ఆత్మశుద్ధి వంటి మహత్తర విలువలను ప్రపంచానికి చాటిచెప్పే ఈ రంజాన్ మాసం ప్రతి ఇంటికి శాంతి, ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాస దీక్ష ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించుకోవడమే కాకుండా సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణుల ప్రార్ధనలు రాష్ట్ర ప్రజలందరికీ మేలు చేకూర్చాలని, సమాజంలో సౌహార్ధత, ఐక్యత, సహోదరభావం మరింత పెంపొందాలని ఆయన తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ప్రతి కుటుంబంపై దైవ అనుగ్రహం నిలిచి, ఆరోగ్యం, సంతోషం, అభివృద్ధి ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతూ ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని, ప్రతి ఇంట్లో సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అందరూ ఆధ్యాత్మిక చింతనతో, పరస్పర ప్రేమతో, సేవాభావంతో జీవించాలని మంత్రి పిలుపునిచ్చారు.



# ధర్మవరం ఆరోగ్య రంగంలో చారిత్రాత్మక ముందడుగు.

- ధర్మవరం ఏరియా ఆసుపత్రికు రూ.98,71,475 విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు.
- ప్రజల నమ్మకానికి ప్రతీకగా ఆరోగ్య రంగాన్ని అభివృద్ధి చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్.
- ప్రజల జీవన ప్రమాణాలను పెంచే ఆరోగ్య సంస్కరణలు చేస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్.
- గ్రామీణ ప్రాంతానికే సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్యం అందించాలనేది మంత్రి సంకల్పం.
- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వ్యాఖ్య.





**ధర్మవరం ఫిబ్రవరి 18, సీమ వార్త:** ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ చొరవతో రూ.98,71,475 విలువైన అత్యాధునిక వైద్య పరికరాలు ధర్మవరం ఏరియా ఆసుపత్రికు అందించబడినట్లు ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ వైద్య పరికరాల ఏర్పాటు కార్యక్రమాన్ని బుధవారం హరీష్ బాబు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని ధర్మవరం ప్రాంతంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఈ అత్యాధునిక పరికరాలను అందించారని చెప్పారు. మంత్రి ప్రత్యేక శ్రద్ధ, కృషి, నిరంతర అనుసరణ వల్లే ఈ స్థాయి సదుపాయాలు ధర్మవరం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ఆసుపత్రికి అందిన పరికరాల్లో ఫుల్లీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్, 4 ప్రోబ్స్‌తో కూడిన యు ఎస్ జి స్కానర్ కలర్ డాప్లర్ అల్ట్రాసౌండ్ సిస్టమ్, బి ఈ ఆర్ ఏ (బ్రెయిన్‌స్టెమ్ ఎవోక్డ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ) విత్ ఏ ఎస్ ఎస్ ఆర్ (కంప్యూటర్ మరియు ప్రింటర్‌తో), డబుల్ పంచ్ లాప్రోస్కోపీ సెట్ వంటి అనేక అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని హరీష్ బాబు వివరించారు. ఈ పరికరాల ద్వారా అత్యవసర వైద్యం, ప్రసూతి సేవలు, మరియు సాధారణ రోగుల చికిత్స మరింత వేగంగా, ఖచ్చితంగా, నాణ్యంగా అందించగల సామర్థ్యం ఆసుపత్రికి పెరిగిందన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టి ఫలితంగానే ఇంత అధునాతన వైద్య సదుపాయాలు రాష్ట్రంలో కేవలం రెండు చోట్ల మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒకటి శ్రీకాకుళంలో ఉండగా, రెండవ కేంద్రంగా ఇప్పుడు సత్యసాయి జిల్లాలోని ధర్మవరం ఏరియా ఆసుపత్రి నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. ఇది గ్రామీణ ప్రాంత ప్రజలకు నగర స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చిన గొప్ప పరిణామమని పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రాంతీయ వైద్య సదుపాయాలను ఆధునీకరించడంలో ముందుండి పనిచేస్తున్నారని హరీష్ బాబు అన్నారు. ఆయన నాయకత్వంలో ధర్మవరం ఆరోగ్య రంగం కొత్త దిశగా ముందుకు సాగుతోందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ అభివృద్ధి దృక్పథం వల్లే ధర్మవరం నియోజకవర్గం ఆరోగ్య రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని, ప్రజలకు అత్యున్నత వైద్య సేవలు అందించడం ఆయన లక్ష్యమని తెలిపారు.

## రైతులందరూ ఏపీ ఎఫ్ ఆర్ నమోదు చేసుకోవాలి.

- సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్,
- మండల వ్యవసాయ అధికారి ముస్తఫా.




**ధర్మవరం ఫిబ్రవరి 18, సీమ వార్త ;** రైతులందరూ ఏపీ ఎఫ్ ఆర్ నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని గొట్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతులు సాగు చేసిన పంటలకు పంట నమోదు ఈ కేవైసీ చేయించుకొనవలెను అని తెలిపారు.,రైతు సేవా కేంద్ర సిబ్బంది. గొట్లూరు చెరువు కింద సాగు చేసిన వరి పంట పొలాలు పరిశీలించడం జరిగింది . వరి పంటలో జంకు లోపం వలన ఆకులు ఎర్రగా మారడం గమనించడం జరిగింది అని, అలాగే ఆకు ముడత, పచ్చ పురుగు ఉధృతి గమనించడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం వరి పంట పిలక ఆ దశలో ఉన్నది అని, జింకులోప నివారనకు రెండు గ్రాములు జింకు సల్ఫేట్ లీటర్ లీటరు నీటిలో కలిపి మూడు రోజుల వ్యవధిలో రెండు మూడుసార్లు పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగిందన్నారు. అలాగే పచ్చ పురుగు నివారణకు రెండు ఎంఎల్ ప్రొఫినోఫోస్ లీడర్ నీటికి కలుపుకొని ఎకరాకు 200 లీటర్ల ద్రావణం తయారుచేసుకొని పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ పథకాలకు ఏపీఎస్ఆర్ తప్పనిసరి అని, రైతు వివరాలు ఏపీ ఏ ఐ ఎం ఎస్ యాప్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే ఈ రబి సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు అందరూ పంట నమోదు చేసుకొని ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బంది ఆశాజ్యోతి, నాగార్జున పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోండి.

- డి.ఎస్.పి హేమంత్ కుమార్.



**ధర్మవరం ఫిబ్రవరి 18, సీమ వార్త;** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం డివిజన్లోని 10 పోలీస్ స్టేషన్లో గల సిఐలకు ఎస్ఐలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ సమావేశంలో నెలవారి ప్రగతి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న నిందితులపై సమగ్రంగా సమీక్షను సీరియస్ గా చర్చించడం జరిగిందన్నారు.పునరావృత నేరాలలో పాల్గొంటున్న నిందితులను ప్రత్యేకంగా గుర్తించి, వారిపై బైండోవర్ ఫార్ఫీచర్ చర్యలు, ఎక్స్టర్న్మెంట్ ప్రక్రియలు మరియు అవసరమైతే పీడీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు విధించడమే కాకుండా, రిమాండ్‌కు పంపించుట ద్వారా భవిష్యత్తులో నేరాలను అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగిందన్నారు. ప్రజా శాంతి భద్రతలను కాపాడుటలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పునరావృత నిందితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించడం జరిగిందన్నారు. తాను ఇచ్చిన ఆదేశాన్ని ప్రకారం 10 పోలీస్ స్టేషన్ల లో తప్పక అమలు చేయాలని తెలపడం జరిగిందన్నారు.

## అక్రమ గంధపు చెక్కల రవాణా: ఇద్దరు అరెస్టు

**బళ్లారి, ఫిబ్రవరి 18 సీమవార్త:**
సందూర్ నార్త్ మరియు సౌత్ జోన్ల అటవీ అధికారులు సోమవారం సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి అక్రమంగా గంధపు చెక్కలను రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. సుశీల్ నగర్ గ్రామానికి చెందిన లోకేష్ నాయక్ మరియు కిరణ్ కుమార్ హెచ్.కె. అరెస్టు చేసిన నిందితులు. మొత్తం110 కిలోల గంధపు చెక్క ముక్కలు మరియు రవాణాకు ఉపయోగించిన మహేంద్ర మొరాజో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీ, రెవెన్యూ మరియు పోలీసు శాఖల సహకారంతో, ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ సత్యసాయి జిల్లా రోల్లా గ్రామంలోని ఎం. నిషాత్ సువాసన కర్మాగారంపై దాడి చేసి, అక్కడ అక్రమంగా నిల్వ చేసిన దాదాపు 179 కిలోల గంధపు చెక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను పెనుకొండ ఎఫ్ ఆర్ ఓ కు అప్పగించారు.





బళ్లారి డివిజన్ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ కె.ఎన్. బసవరాజ్, ఎసిఎఫ్ శరణ్ కుమార్. అటవీ అధికారులు సందూర్ నార్త్ ఆర్ఎఫ్ఓ బి.ఎస్. మంజునాథ్ మరియు సందూర్ సౌత్ ఆర్ ఎఫ్ ఓ సయ్యద్ దాదా ఖ లందర్ ఈ ఆపరేషన్ కు నాయకత్వం వహించారు. డిఎఫ్ఆర్ఓ తిప్పేస్వామి, మహేష్, హొన్నూరస్వామి, శ్రీధర్ మరియు బీట్ ఫారెస్టర్ రాఘవేంద్ర మరియు సిబ్బంది ఈ బృందంలో ఉన్నారు.మూడు రోజుల పాటు ఈ ఆపరేషన్ నిర్వహించబడింది మరియు ఇప్పటివరకు ఈ కేసులో మొత్తం 07 మంది నిందితులపై కేసు నమోదు చేయబడింది మరియు దర్యాప్తు కొనసాగుతోందని బళ్లారి డివిజన్ అటవీ శాఖ డిప్యూటీ కన్జర్వేటర్ డాక్టర్ కె.ఎన్. బసవరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వాసన్ సంస్థ ఆధ్వర్యంలో దేశీయ విత్తనాల

# సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం....

- ప్రకృతి వ్యవసాయం ముద్దు, రసాయన వ్యవసాయం వద్దు.....
- రైతులకు సూచనలు, సలహాలు అందించిన చందూల్ రెడ్డి....





**కదిరి ఫిబ్రవరి 18 సీమ వార్త న్యూస్....:** కదిరి మండల పరిధిలోని స్థానిక వాసన్ కార్యాలములో ( ఆర్ ఆర్ ఆర్ సి ) లో వాసన్ సంస్థ రాయలసీమ ఇంచార్జ్ ఉత్తప్ప ఆధ్వర్యంలో దేశీయ విత్తనాలు సంరక్షణ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందూల్ రెడ్డి దేశీయ విత్తనాల సంరక్షుడు మాట్లాడుతూ రసాయనతో పడి శీచిన పంటలతో అనారోగ్యం పాలు అవుతున్నారు. కావున ప్రకృతి వ్యవసాయ ప్రియుడు పాలేకర్ మాట్లాతో ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేసి కషాయాలు తొపంటల ను పండించి తిని మంచి ఆరోగ్యం పొందాలన్నారు. ఈ సందర్భంగా పాలేకర్ గారికి ధన్యవాదములు తెలియజేసారు. ఇప్పుడు ప్రజలు రాగులు, సజ్జలు, జొన్నలు వంటి రొట్టెలు తినడానికి ముందుకు వస్తున్నారు అని అన్నారు.మిల్లెట్స్ వంటలు అందురు తిని మంచి ఆరోగ్యం పొందాలన్నారు. నేడు ఎక్కడ చూసిన షుగర్, బిపి, థైరాడ్ పక్షవాతం, క్యాన్సర్, రక్తహీనత వంటి వివిధ రకాల జబ్బులతో బాధ పడుతున్నారు అంటే ఆది మనం తినే ఆహారం వల్లే ఇటువంటి జబ్బులకు గురు అవుతున్నారు అని అన్నారు.కావున ఇటువంటి జబ్బులు రాకుండా ఉండాలనే దేశీయ విత్తనాలు, మరియు ప్రకృతి వ్యవసాయం తో పండించే వాటిని తిని మిల్లెట్స్ ఆహారం తో మంచి ఆరోగ్యం పొందలన్నారు.చందూల్ రెడ్డి తన సొంతపొలములో దాదాపుగా 100 రకాల వడ్లు పంటను పండిస్తూ రైతులకు, విత్తనోత్పత్తి చేస్తూ దేశీయ వరి విత్తనాలను అందరికి అందుబాటలోకి తెచ్చి ఏ బియ్యం వాడితే ఏఏ రోగం నివరించవచ్చు అని రైతులకు క్లుప్తంగా వివరించారు. వైసూర్ మల్లిక, రత్నశాలి, కాలబాటి,కుంకుమ పువ్వు, పుంగారు, నావారా, తంగ సాంబ, తులసి బాసో, కూజీపాటాలియ, కరూం గురవై, చికిలా కోయిల,తుమల్లి వంటి రకాల వండ్లు గురుంచి రైతులకు అవగాహన కల్పిస్తూ ఆ బియ్యం తింటే వచ్చేలాభలు ఏ జబ్బులు ఏ బియ్యం తింటే నయము అవుతాయో క్షుణ్ణంగా వివరించడం జరిగిందిఎటువంటి గొప్ప విషయాలు రైతులకు తెలియజేసినందుకు ఆర్డీఓ, అగ్రికల్చర్ ఏడి ఇతర ఇబ్బంది, యన్ జీ ఓ లు చందూల్ రెడ్డి ని ప్రశశీశించడం జరిగింది. సమావేశం అనంతరం రైతులకు దేశీయ వరి తో పండించినవిందు భోజనం ఏర్పాటు చేశారు వాసన్ సంస్థ వారు,రెడీ రైస్, బ్లాక్ రైస్ నవరా రైస్,అంగురరైస్ వివిధ రకాల రైసులతో తయారు చేసిన రుచికరమైన ఆహారం పెట్టిన వాసన్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివి శర్మ వ్యవసాయ ఏడి సనఉల్లా, జనజాగ్రుతి, యఫ్ ఈ యస్, సెర్ఫ్, వాసన్ సంస్థ రాయలసీమ ఇంచార్జ్ ఉత్తప్ప చింతా శరత్ కుమార్ రెడ్డి, వాసన్ సంస్థ ప్రతినిధులు లోకేశ్వరి,రామమోహన్, వెంకట్ నరేంద్ర, కొండారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, నరసింహ రెడ్డి కుమార్ భవ్య, సురేష్,సాంబ, శివ,మనీష్, రఘు, శ్రావణ్, శేఖర్ రెడ్డిగగన్, కేదార్ నాథ్,శీనప్ప, శివయ్య, ఖాదర్ వలి, వేమనారాయణ, లక్ష్మి, గంగాదేవి, పావని, గౌరమ్మ, రాజా, విజయ్, నాగమణి,వివిధ యఫ్ ఈ ఓ ప్రతినిధులు వాసన్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయండి.





**పుట్టపర్తి ఫిబ్రవరి 18 సీమ వార్త.:** మార్చి 2న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అదేవిధంగా అక్కడ చేపట్టే మహా ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, శ్రీ సత్య సాయి జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షలు సీఎస్ శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి శ్రీదేవి బుధవారం పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఐసిడిఎస్ కు తగిన బడ్జెట్ కేటాయించలేదని, అందుకు నిరసనగా మహాధర్నా చేపట్టామని దానికి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, విజయవాడకు తరలి రావాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్కీమ్ వర్కర్లను 3 తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ 24.800, హెల్పర్లను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తి స్తూ 20,300 జీతం పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఇంతవరకు అమలు చేయలేదని అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్స్ కొన్నిచోట్ల ఆపుతున్నారని, మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా మిగిలిన వాళ్లకు , వెంటనే ఆర్డర్స్ ఇస్తూ సెప్టెంబర్ నెల నుంచి అరియర్స్ తో సహా జీతాలు వేయాలని కోరారు. ఈనెల 23వ తేదీ వర్కర్లు 24వ తేదీ హెల్పర్లు ,ప్రాజెక్టుల వారీగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని, సత్యసాయి జిల్లాలో 12 ప్రాజెక్టుల వద్దా రిలే నిరాహార దీక్షలు చేపడుతూ మార్చి రెండవ తేదీన శిశు సంక్షేమ శాఖకు బడ్జెట్ కేటాయింపులు సరిగా లేవని అందుచేతనే చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా లోని వర్కర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# వైద్యాధికారి సి హెచ్ ఓ బాహాబాహిలో వాగ్వాదం...!!

- ద్యూటీల విషయంలో ఇరువురు ఘర్షణ......




**నంబులపూలకుంట:ఫిబ్రవరి 18 (సీమ వార్త):**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వైద్యాధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి మంగళవారం ఉదయం పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ గర్భిణీ మహిళ ప్రసవం నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినది. సాయంత్రం వరకు గమనించిన సిబ్బంది ప్రసవం కాకపోవడంతో విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సు కదిరి ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ విషయం పైన బుధవారం సిహెచ్ఓ నాగలక్ష్మి కి, డాక్టర్ ఆనంద వర్ధన్ కి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహజ ప్రసవం అయ్యే గర్భవతిని కూడా కదిరి ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేయడం ఏమిటని ఆమె వైద్యాధికారిని ప్రశ్నించారు. విధులు చేతగాని స్టాఫ్ నర్సులను ద్యూటీ సమయంలో ఆసుపత్రిలో ఉంచడం కంటే ఫీల్డ్ కు పంపించడం ఉత్తమమని సిహెచ్ ఓ అన్నారు. టీఎన్ పల్లి సబ్ సెంటర్ లో విధులు నిర్వహించే ఏ ఎన్ ఎం శివరంజని ని ఎన్. పీ.కుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులను వేయడంపై కూడా ఘర్షణకు కారణమైనది. ద్యూటీ లు వేసే అధికారం నాకే ఉందని వైద్యాధికారి అనడంపై ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అంతే కాకుండా సిహెచ్ఓ ని వైద్యాధికారి కులం పేరుతో దూషించాడని ఆమె ఆరోపించారు. సి హెచ్ ఓ సైతం దురుసుగా ప్రవరించిందని వైద్యాధికారి తెలిపారు. ఉన్నతాధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని అలాగే సహజ ప్రసవాలు స్థానిక పి హెచ్ సి లో జరిగేటట్లు చూడాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గంలో లో-వోల్టేజి సమస్యను అదిగమించేందుకు

# 20 సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి



**మడకశిర ఫిబ్రవరి 18 సీమ వార్త** నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు 1200 ట్రాన్స్ఫార్మర్ లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ ని కలిసి విన్నవించిన ఎం.ఎస్.రాజు .

బుధవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో శాసనసభ్యులు ఎం. ఎస్.రాజు , రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ ని కలిసి నియోజకవర్గంలో ప్రజలు లో-వోల్టేజీ సమస్యతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా 20 చోట్ల 33/11 కె వి ఏ సబ్ స్టేషన్ లను మంజూరు చేయించాలని అందులో మొదటి విడతగా మడకశిర మండలంలోని ఆమిదాలగొంది, కళ్ళుమరి, గుడిబండ మండలంలోని గుడిబండ మండల కేంద్రం, ఎస్.రాయపురం, రాళ్లపల్లి రొళ్ళ మండలంలోని హొట్టెబెట్ట, ఎం.రాయపురం, కాకి, ఆగళి మండలంలోని గాయత్రి కాలనీ, ఆలుడి, ఆర్.జి.పల్లి, కోడిపల్లి మరియు అమరాపురం మండలంలోని నిద్ర గట్ట గ్రామాలలో త్వరితగతిన సబ్ స్టేషన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని విన్నవించారు.

అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ల కోసం డబ్బులు చెల్లించి నిరీక్షిస్తున్న కారణంగా మడకశిర మండలానికి 240, గుడిబండ మండలానికి 250, అమలాపురం మండలానికి 230, రొళ్ల మండలానికి 230, అగలి మండలానికి 250 చొప్పున మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 1200 ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేసేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని మంత్రి గారిని కోరడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలో ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ చేపడతామని అదేవిధంగా సబ్ స్టేషన్ ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి అనుమతులు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## ముగిసిన బ్రహ్మోత్స వాలు





**లేపాక్షి పిబ్రవరి సీమ వార్త :** లేపాక్షి మండల కేంద్రంలోని శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో మహా శివరాత్రిపురస్క రించుకొనిఈనెల 14నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై బుధ వారంతో తో ముగి సాయి. ఈ బ్రహ్మో త్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసు కోకుండా పోలీసు వారు గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆలయంలో అభిషేకార్చనలు, తీర్థ ప్రసాదాలు ,మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. అనంతరం శివపార్వతులకు వసంతోత్సవము నిర్వహించి విశేషంగా పూజలు చేశారు. అదే విధంగా ప్రత్యేకంగా అలంకరించి, త్రిశూల స్నానం చేయించారు. అనంతరం బ్రహ్మో త్సవ పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపిం చారు. అనంతరం చైర్మన్ కరణం రామానందన్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందిం చారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను తెలిపారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వ హించామని పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో రష్యా దేశస్తులతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్, ఆలయఈవో నరసిం హమూర్తి , వేద పండితులు, అర్చ కులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ప్రసా దాలు పంపిణీ చేశారు.

## ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య ఉంటేనే ప్రభుత్వ పథకాలు చేరుతాయి..

- మండల వ్యవసాయ అధికారి రాజేష్....



**రొద్దం ఫిబ్రవరి 18(సీమవార్త):** మండలం లో సుమారు 1850 మంది రైతుల లిస్ట్ అనగా, ఫార్మర్ విశిష్ట సంఖ్య లేని వారి జాబితా కేంద్రం ప్రభుత్వం విడుదల చేసిందని, మండల వ్యవసాయ అధికారి రాజేష్ బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని రైతు సేవా కేంద్రముల లో ఆయా రైతుల జాబితా అందుబాటులో ఉంచామని, రైతుల కు మెసేజ్ రూపము లో కూడా ఈ సందేశాన్ని పంపించారన్నారు, ఈ విశిష్ట సంఖ్య లేని రైతుల కు రాబోయే రోజుల్లో, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు సరిగా వర్తించవని స్పష్టం చేసారు. రాబోయే రోజుల్లో, ప్రభుత్వం సబ్సిడీ పై అందించే వ్యవసాయ పరికరాలు, యూరియా మొదలైనవి ఈ విశిష్ట సంఖ్య తో ముడిపడి ఉంటుంది అని వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. కావున, ఈ నెలాఖరు లోపు, ఆంధ్ర ప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో ఇంకా ఐ డీ పొందని మండలం లోని రైతులందరు . ఏ పి యఫ్ ఆర్ రిజిస్ట్రేషన్ లు కచ్చితంగా చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు.

## బిజెపి నాయకుల విస్తృత స్థాయి సమావేశం






**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 18 (సీమవార్త):** పట్టణంలోని బిజెపి కార్యాలయం నందు బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ అధ్యక్షతన పార్టీ సంస్థగత విషయాల పై బిజెపి కమిటీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టత కొరకు ప్రతిఒక్కరు బూత్ స్థాయిలో కష్టపడాలని, బూత్ కమిటీలు పూర్తికాని చోట పూర్తిచేయాలని శక్తి కేంద్రాల ఇంచార్జులకు, వార్డ్ ముఖ్య నాయకులకు సూచించారు. అలాగే కేంద్రంలో నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్లేలా చూడాలని దిశనిర్దేశం చేశారు.ఇందులో భాగంగా బీజేపీ నాయకులు వారి వార్డులలోని సమస్యలని జిల్లా అధ్యక్షుడు జీ.యం శేఖర్ దృష్టికి తీసుకువెళ్లగా, అందుకు ఆయన స్పందిస్తూ నేను స్వయంగా వార్డుల పర్యటనకు మీతో పాటు వస్తానని, వార్డులలోని సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని తక్షణం పరిస్కారం అయేలా చూస్తామని హామీ ఇస్తూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలా నేషనల్ కౌన్సిల్ మెంబెర్ అంబటి సతీష్ కుమార్, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర , జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు,జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ మరియు వివిధ మోర్చా నాయకులు, వార్డ్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.40లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు భూమి పూజ.



**పెనుకొండ ఫిబ్రవరి 18 సీమవార్త:** మండలంలోని మోటువారి పల్లిలో బుధవారం మంత్రి సవిత ఆదేశాల మేరకు రూ.40 లక్షలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణంకు టీడీపీ నాయకులు భుమిపూజ చేశారు.అలాగే మునిమడుగు, మోటువారిపల్లి లో టీడీపీ సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరూ మై టీడీపీ యాఫ్ ను ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కన్వీనర్లు శ్రీరాంయాదవ్, ఈశ్వరప్రసాద్, సింగిల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి, నాయకులు కేశవయ్య, నారాయణ స్వామి ,సోమశేఖర్ ,గోపాల్, వాసుదేవరెడ్డి, రమణమ్మ, బోయరామకృష్ణ, చంద్రకాంతమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## ఇన్చార్జ్ ఎంపీడీఓ గా వెంకటలక్ష్మీ.



**పెనుకొండ ఫ్రిబ్రవరి 18 సీమవార్త:** పెనుకొండ ఇన్చార్జ్ ఎంపీడీఓ గా సోమందేపల్లి ఎంపీడీఓ వెంకటలక్ష్మి ని నియమించారు. ఈమె బుధవారం పెనుకొండ ఇన్చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓ గా పని చేస్తున్న నరేష్ కృష్ణ డిప్యూటేషన్ పై పుట్టపర్తి డీపీఓ కార్యాలయంకు బదిలీ అయ్యారు. ఈ సంధర్భంగా సోమందేపల్లి ఎంపీడీఓ వెంకటలక్ష్మికి పెనుకొండ ఇన్చార్జ్ ఎంపీడీఓ గా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. మండలం లోని గ్రామాలలో ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావలన్నారు. వెంటనే సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తానన్నారు.

## నేడు ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన

**- ఎమ్మెల్యే పర్యటించే స్థలాలను పరిశీలించిన వ్యక్తిగత కార్య దర్శులు**



**లేపాక్షి ఫిబ్రవరి సీమ వార్త :**లేపాక్షి మండలంలో నేడు (గురువారం) హిందూపురం శాసన సభ్యులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి



బాలకృష్ణ పర్యటనకు రాను న్నారు. అందులో భాగంగా బుధవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటించే ప్రాంతాలను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్య దర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య , బాలాజీ , లేపాక్షి మండల అధ్యక్షులు అభిలాష్ పర్య వేక్షించారు. మానేపల్లి లో మానేపల్లి నుండి కర్ణాటక సరిహద్దు వరకు, గౌరిగానపల్లికి బీటీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం, అనంతరం పులమతి లో హంద్రీనీవా జలాల ద్వారా పులమతి చెరువు నిండిన సంద ర్భంగా గంగపూజ కార్యక్రమం, ఆపై కోడిపల్లి పంచాయతీ నాగేపల్లి గ్రామానికి కొత్తపల్లి గ్రామానికి రహదారి ఏర్పాటు భూమి పూజ కార్య క్రమాల నిర్వహిస్తా రని ఆయా ప్రాంతా లను వారు పరిశీలించినట్లు మండల కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి, పులమతి, కోడిపల్లి పంచాయ తీల నాయకులు పాల్గొన్నారు.

## విందు కార్యక్రమంలో గుట్ట బాబు



**రాయచోటి ఫిబ్రవరి 18 సీమ వార్త:** లక్కిరెడ్డిపల్లి పట్టణంలో నిర్వహించిన గంగమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికార సమితి పాలఏకరి రాష్ట్ర కన్వీనర్, కోడూరు అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) పాల్గొన్నారు. నిర్వాహకులు అందించిన విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి రమణయ్య, జరుగుమల్లి ఈశ్వరయ్య, తనుకు దేవేంద్ర, జరుగుమల్లి అనిల్ కుమార్, మల్లికార్జున, జరుగుమల్లి అశోక్ కుమార్, రఘు, ముద్దుశెట్టి రామయ్య పాల్గొన్నారు.

## సుశీడుపల్లెమ్మ ప్రతిష్ఠా మహోత్సవాలు



**టి. సుండుపల్లె ఫిబ్రవరి 18 సీమ వార్త:** మండల పరిధిలోని పీలేరు రహదారిలో పంచాయితీ కార్యాలయం సమీపంలో ఉన్న గ్రామదేవత చుండుపల్లెమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 20న యాగశాల ప్రవేశం, కలశస్థాపనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 21న పంచసూక్త పారాయణం, గ్రామోత్సవం, మహాస్నపనం నిర్వహిస్తారు. 22న యంత్రస్థాపన, అభిషేకం, పూర్ణాహుతి, అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుంది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## సివిల్ సప్లై గోడౌన్ ఇన్చార్జి ని సన్మానించిన డీలర్లు.



**గోరంట్ల ఫిబ్రవరి 18 సీమ వార్త.:** గోరంట్ల మండల నూతన ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ కుల్లాయప్ప ని మర్యాద పూర్వకంగా కలసి స్వాగతం పలికి సన్మానం చేసిన గోరంట్ల మండల స్టోర్ డీలర్లు ఈ కార్యక్రమం లో మండలం డీలర్ల అశోషియేషన్ అధ్యక్షుడు కన్నారెడ్డి కన్నా రెడ్డి మండల డీలర్లు చిలమత్తూరి వెంకటేష్.నరేంద్ర.సురేంద్ర.రమేష్. త్యాగ. మల్లేష్. ఎస్ వి నారాయణ.వెంకట రెడ్డి. చంద్రశేఖర్. నవీన్.వేణు.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ 60 పరీక్షల్లో జిల్లా స్థాయికి గౌడనకుంట విద్యార్థులు



**అమరాపురం ఫిబ్రవరి 18 సీమవార్త :** మండల పరిధిలోని గౌడ కుంట ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు సూపర్ 60 పరీక్షల్లో డివిజనల్ లెవెల్ లో పాల్గొని ఎనిమిది మంది విద్యార్థినులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినులు వర్షిని, పంకజ, అర్చన, అమూల్య, వైష్ణవి, అక్షయ, లిఖిత, మధుమిత లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే సూపర్ 60 పరీక్షల్లో బాగా చదివి అందులో ఎంపిక కావాలని వారు కోరారు. విద్యార్థులు చదువుకునేందుకు సహకరించిన సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమణలపై ఆర్ అండ్ బి అధికారులు చర్యలు



**టి సుండుపల్లి ఫిబ్రవరి 18 సీమ వార్త:** మండల కేంద్రంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఎంక్రోచ్‌మెంట్ భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియను ఆర్ అండ్ బి జిల్లా అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, గ్రామ అధికారులతో పాటు సర్వేయర్లు పాల్గొని భూముల కొలతలు చేపట్టారు. రహదారి విస్తరణ మరియు ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా ఆక్రమించిన భూములను గుర్తించి, నోటీసులు జారీ చేసి, చట్టపరమైన విధానాల ప్రకారం స్వాధీనం చేసుకుంటామని ఆర్ అండ్ బి అధికారులు పేర్కొన్నారు. ఈ చర్యలతో రహదారి విస్తరణకు వీలు కలిగి, ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అమరాపురం ఫిబ్రవరి 18 సీమవార్త:**మండల పరిధిలో హేమావతి గ్రామంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా బుధవారం జరిగిన సిడిమాను ఉత్సవంలో వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షతో సిడిమాను ఉత్సవంలో పాల్గొని అనంతరం సిద్దేశ్వర స్వామికి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు సర్పంచు తిప్పేస్వామి, మాజీ మండల డీలర్ల సంఘం అధ్యక్షుడుడీలర్ అమరాపురం శివకుమార్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చిక్కన్న,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



**మడకశిర ఫిబ్రవరి 18 సీమ వార్త:** మడకశిర నుంచి ఇరుముడితో వెళ్లి శ్రీశైలం మల్లన్నకు సమర్పించుకొని, స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ



గుండుమల తిప్పేస్వామి శివ మాల ధరించి 41 రోజులు కటోర దీక్షతో పూజా కార్యక్రమాలు నిర్వహించి. 41 రోజులు అనంతరం ఇరుముడి కార్యక్రమంతో శ్రీశైలం బయలుదేరి మార్గమధ్యంలో ఇతర దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండుమల మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో ఆర్టీసీకి లాభదాయకం




**మడకశిర ఫిబ్రవరి 18 సీమ వార్త :**స్థానిక శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు , (డిప్యూటీవో) పుట్టపర్తి వీరందరి ఆధ్వర్యంలో నిర్వహించిన మంగళవారం నియోజకవర్గ పరిధిలోని హేమావతి బ్రహ్మోత్సవాల్లో శ్రీ హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవం (అగ్నిగుండం) జాతర మహోత్సవము కు కిలోమీటర్లు 5140 తిరిగి గత సంవత్సరం కన్నా 60,000 ఎక్కువ తో ఈ సంవత్సరం ఎర్నింగ్స్ 405800/- లు సంపాదించినారు. ఓ ఆర్ 153 ఈ పీకే 78.95 తో డిపో అభివృద్ధి కి కృషి చేసిన ఉద్యోగస్తులు అందరికీ అభినందనలు తెలిపినారు. స్త్రీ శక్తి వల్ల ఈ సంవత్సరం ఎక్కువ మహిళలు ఈ సదుపాయానని సద్వినియోగం చేసుకున్నారు. వాళ్ళకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఈ జాతరలో డ్యూటీ చేసిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిపో అధ్యక్షులు జిఎండి రఫిక్ డిపో సెక్రటరీ పి రంగనాథ్ రీజనల్ సభ్యులు సిద్దగంగప్ప ఎన్ఎంయు నాయకులు డిపో సెక్రెటరీ కరియప్ప ఫక్రుద్దీన్ ఆఫీస్ సిబ్బంది చెన్నారెడ్డి రఘువీర్,లక్ష్మీకాంతం, ఆర్టీసీ ఎస్సై కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామలింగేశ్వర, ఈశ్వర్ రెడ్డి, రాజశేఖర్ నాగభూషణ్ వీరందరికీ మడకశిర డిఎం అభినందనలు తెలిపినారు.

## కుం చిట్టి ఒక్కలిగా సమావేశాన్ని విజయవంతం చేయండి



**మడకశిర ఫిబ్రవరి 18 సీమ వార్త :** నియోజకవర్గ కుంచిటీగ ఒక్కలిగా కులస్తులు ఈనె.2శ్రీ వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కుల బాంధవుల సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కులస్తులు హాజరుకావాలని ఒక్కలేక సంఘం మాజీ గౌరవాధ్యక్షులు హలుకూరు కాంతరాజు తెలిపారు. నియోజకవర్గంలో కుంచిటీగ ఒక్కలిగ సంఘం కార్యవర్గ కాల పరిమితి ముగిసినందున నియోజకవర్గం లో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొనుటకు చర్చించబడును అందుకుగాను మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి కుంచిటీ ఒక్కలిగా కుల బాంధవులందరూ తప్పకుండా హాజరు కావలసిందిగా పేరుపేరునా ప్రార్థించడం జరుగుతుందన్నారు. తేదీ:21/02/2026 శనివారం సమయం: ఉదయం 10 గంటలకు స్థలం: బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కుల బాంధవుల కళ్యాణమండపం మడకశిర సమాజం అభివృద్ధి మన ధ్యేయం హలుకూరు కాంతరాజు మాజీ గౌరవ అధ్యక్షులు కుంచిటీగా ఒక్కలిగా సంఘం తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు ఒ



సంఘ నా స్థలంలో పట్టుబడిన నిందితులతో పోలీసులు.

**గాండ్లపెంట, ఫిబ్రవరి 18 సీమవార్త:** 8 మంది జూదరులు అరెస్టు.
పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కటకంవారిపల్లి పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న స్థావరంపై స్థానిక ఎస్సై సుమతి ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మంది నిందితులతో పాటు, వారి నుంచి రూ.64,340 నగదు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలియజేశారు. అనంతరం పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, పోలీసు సిబ్బంది శ్రీనివాసులు, భాస్కర్, డి. శ్రీనివాసులు, భాష,, మౌలా తదితరులు పాల్గొన్నారు.
ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల తొలగింపులు చర్యలు తీసుకోండి

## మంత్రి గొట్టిపాటికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి

**- తక్షణ చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి ఆదేశాలు**



**మడకశిర ఫిబ్రవరి 18 సీమ వార్త :**నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నివశిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై నుండి అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ వైర్లను తొలగించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు కోరారు. కాలనీల్లో అత్యధికంగా పేదవారు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు ఉన్నారని వివరించారు. డిస్కాములు వసూలు చేసే షిఫ్టింగ్ ఛార్జీలను పేదవారు భరించలేరని, ప్రభుత్వమే ప్రత్యేకంగా జోక్యం చేసుకుని ఈ పనులను ప్రభుత్వ ఖర్చుతో చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో హైటెన్షన్ విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదాలు జరిగాయని మంత్రికి తెలిపారు. మడకశిర నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలపై నుండి వెళ్లే పాత 11కేవీ, 33కేవీ లైన్లపై ప్రత్యేక సర్వే చేయాలని, అవసరమైన ప్రదేశాల్లో ప్రభుత్వ నిధులతో పాత విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగలను తక్షణమే మార్చేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ మేరకు సమస్యకు సంబంధించిన వినతిపత్రాన్ని అందించారు. వినతిపత్రాన్ని పరిశీలించిన మంత్రి తక్షణ చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో దశాబ్దాల తరబడి మడకశిర నియోజకవర్గంలో పేరుకుపోయిన దీర్ఘకాల సమస్యకు పరిష్కార మార్గం ఏర్పడనుంది. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ప్రత్యేక దృష్టి, పేదవారి సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యల ఫలితంగా మడకశిర ప్రజల కళ్లల్లో ఆనందం నిండనుంది. (మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు వారి కార్యాలయం నుండి జారీ.....)

## గ్రామ అభివృద్ధికి అడ్డుగా కాంట్రాక్టర్



**టి సుండుపల్లి ఫిబ్రవరి 18 సీమ వార్త:** మండల పరిధిలోని మాచి రెడ్డి గారి పల్లి చెందిన కాంట్రాక్టర్ ఆ గ్రామ అభివృద్ధి పనులను అడ్డపడ్డాడు. 17/85 సర్వే నంబర్ భూమిలో గవర్నమెంట్ ద్వారా రోడ్డు నిర్మాణం జరుగుతుండగా, కాంట్రాక్టర్ నకిలీ పత్రాలను చూపిస్తూ, స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మున్సిపాలిటీ ఉద్యోగి తన కూతుర్ని అడ్డుపెట్టడం, రామాలయాన్ని దౌర్జన్యంగా కూల్చడం, విద్యుత్ లైన్ ఏర్పాటుకు అడ్డుగా పోరాడడం వంటి చర్యలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. గ్రామస్తులు జిల్లా, మండల అధికారులందరి చొరవతో అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రజా గ్రీవెన్స్‌కు తరలి రండి. తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి



**ఆమడగూరు ఫిబ్రవరి 18 సీమ వార్త:** శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ప్రజా గ్రీవెన్స్ ఈ కార్యక్రమానికి మండల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని తహశీల్దార్ రామనాథ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా గ్రీవెన్స్ సమావేశంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ అధ్యక్షుత న ఆధ్వర్యంలో జరుగుతుంది ని పేర్కొన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన భూవివాదాలు, ఆదాయ ధృవపత్రాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు

## విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్, పెన్స్ విరాళం



**టి సుండుపల్లె ఫిబ్రవరి 18 సీమ వార్త:** మండల పరిధిలోని జిల్లా పరిషద్ పాఠశాల మరియు జూనియర్ కాలేజీలో దాదాపు 150 మంది విద్యార్థులకు బుధవారం రైటింగ్ ప్యాడ్లు మరియు పెన్స్ పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థికి ఒక రైటింగ్ ప్యాడ్, రెండు పెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమం మడితాడు గ్రామం బాలిరెడ్డిగారిపల్లీలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు నంద్యాల వెంకటసిద్దయ్య (రా+ు) ప్రధానోపాధ్యాయురాలు షకీరా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు. షకీరా బేగం విద్యార్థులకు ప్యాడ్లు, పెన్స్ అందించడం ద్వారా పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యం కావడం సంతోషదాయకం అని తెలిపారు.నంద్యాల వెంకటసిద్దయ్య మాట్లాడుతూ అన్ని దానాలకన్నా విద్యా దానం గొప్పది. నా చేతనైన సహాయం విద్యార్థుల కోసం చేసేస్తూనే ఉంటాను" అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగార్జున, దేవల నాయక్, రమణ, దేవనాథరెడ్డి నాగేంద్రబాబు, హరి, విజయ్ ప్రసాద్, శీను, శంకర్, నాగరాజు తదితరులు హాజరయ్యారు.

# డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం

# ప్రజా సమస్యలపై వేగవంతమైన స్పందన.

- స్థానిక సమస్యలపై స్వయంగా పరిశీలన వెంటనే పరిష్కారం.
- పరిశుభ్ర పట్టణం దిశగా వేగవంతమైన చర్యలు.





**ధర్మవరం ఫిబ్రవరి 18, సీమ వార్త:** ధర్మవరం పట్టణంలోని మాధవ నగర్ బలిజ కళ్యాణ మండపం వీధి పరిధిలో డ్రైనేజీ కాలువల్లో మట్టి పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తొగటవీర సంఘం అధ్యక్షులు గుద్దేటి రాము, గౌరవ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయానికి తెలియజేశారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, స్థానిక శానిటరీ అధికారులతో కలిసి బుధవారం ఉదయం సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి, మధ్యాహ్నం లోపే శుభ్రపరిచే పనులను పూర్తిచేయించారు. దీంతో నిలిచిపోయిన మురుగునీరు సాఫీగా ప్రవహించేలా చేసి, దుర్వాసన సమస్యకు తక్షణ ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో రాజీ పడకుండా సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని హరీష్ బాబు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని వెంటనే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పట్టణ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సమస్యలు ఎక్కడైనా కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై స్పందనలో ఎల్లప్పుడూ ముందుండే భారతీయ జనతా పార్టీ నాయకత్వం, స్థానిక ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటంలో నిబద్ధతతో పనిచేస్తోందని స్థానికులు అభినందించారు.

# బిందు, తుంపర సేద్యంతోనే

# వ్యవసాయంలో అధిక లాభాలు

- ఏపీఎంఐపి పీడీ బి. సుదర్శన్
- అమరాపురంలో రైతు అవగాహన సదస్సు



**అమరాపురం ఫిబ్రవరి 18 సీమవార్త:** మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు రైతులకు బిందు దుంపల సేద్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, నీటిని పొదుపు చేసే సాగు పద్ధతులపై దృష్టి సారించాలని ఏపీఎంఐపి డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. సుదర్శన్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు అమరాపురం మండల కేంద్రంలోని "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో స్మృతి వనం కమిటీ అధ్యక్షులు ఉదుగురు శివకుమార్ ఆధ్వర్యంలో డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సాగుపై రైతులకు భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆదర్శరైతు మాజీ సర్పంచ్ శివరుద్రప్ప మాట్లాడుతూభూగర్భ జలాలు అడుగంటుతున్న ప్రస్తుత తరుణంలో సూక్ష్మ నీటి పారుదల పథకం రైతులకు వరం లాంటిదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఎంఐపి పథకం ద్వారా రైతులకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాలపై 90% నుండి 100% వరకు భారీ సబ్సిడీని అందిస్తోందని తెలిపారు. డ్రిప్ విధానం ద్వారా 40-60% నీటిని ఆదా చేయవచ్చని, తద్వారా దిగుబడులు 20-30% వరకు పెరుగుతాయని వివరించారు. కార్యక్రమ నిర్వాహకులు, అంబేద్కర్ స్మృతి వనం కమిటీ అధ్యక్షులు ఉదుగురు శివకుమార్ మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీ,' బిసి, ఓసి మరియు మైనారిటీ రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సబ్సిడీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించడానికి ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సదస్సులో ఆటోఫార్మ్ ఇండస్ట్రియల్ ఫార్మ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఏఎస్ఎం కే. జయరాం రైతులకు పరికరాల వినియోగంపై లైవ్ డెమో ద్వారా వివరించారు. ఆన్లైన్ దరఖాస్తు విధానం, కావాల్సిన పత్రాల గురించి ఎంఐఏఓ జి.ఎన్. నరసింహప్ప రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, స్మృతి వనం కమిటీ గౌరవ అధ్యక్షులు ఏ. నారాయణ, ఆర్. జయకుమార్, టిడిపి నాయకులు శివరుద్రప్ప, మాజీ సర్పంచ్ ప్రకాష్, మద్దనకుంట రఘు, అంబేద్కర్ స్మృతి వనం కమిటీ ఉపాధ్యక్షులు సిద్దేశ్, నాగరాజు, కోశాధికారి నవీన్, చన్నప్ప, నగొనపల్లి శివ,డ్రైవర్ మూర్తి, అలదపల్లి నరసింహా మరియు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వ్యామోహంలో పడకండి:

# ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి విద్యార్థులకు పిలుపు





**బళ్లారి, ఫిబ్రవరి18 సీమవార్త :** విద్యార్థులు, యువత సోషల్ మీడియా వ్యామోహంలో పడకుండా చదువుపై దృష్టి సారించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి అన్నారు. బళ్లారిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ బాలికల ప్రీ-యూనివర్శిటీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మరియు సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో మంచి మరియు చెడు రెండూ ఉంటాయి, జ్ఞానాన్ని సంపాదించడానికి దాన్ని ఉపయోగించుకోండి, కానీ చదువుకుని ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే ఈ వయస్సులో, ఉపాధ్యాయులు, గురువులు మరియు పెద్దల మార్గదర్శకత్వాన్ని అనుసరించండి. మీరు ఇతర జిల్లాల్లో చదువుకోవడానికి వెళ్ళినప్పుడు, మీరు మన బళ్లారి గురించి గర్వపడాలి, అదే మీరు నగరాన్ని అభివృద్ధి చేస్తారు, మీ ప్రేమ మరియు ఆశీర్వాదాలతో నేను ఎమ్మెల్యేని, మీ ప్రేమ మరియు ఆశీర్వాదాలు ఉంటే, రాబోయే 40 సంవత్సరాలు నేను ఎమ్మెల్యేగా మీకు సేవ చేస్తాను, మీకు నా మద్దతు ఉంటే, ఎవరు లేదా ఏ శక్తి అడ్డు వచ్చినా, నేను ఆగను. బళ్లారి నగరానికి తాగునీటి సరఫరా కోసం రూ. 1200 కోట్ల ప్రణాళిక రూపొందించబడింది, నగరంలో ప్రాథమిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయబడితే, ఇక్కడ ఐటీ-బీటీ కంపెనీలను ఆకర్షించగలిగితే, స్థానిక ఉపాధి కల్పన సులభం అవుతుందని చెప్పారు. నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల అభివృద్ధికి నేను పూర్తిగా కట్టుబడి ఉన్నాను, భవిష్యత్తులో మన విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత పదవులను పొందడం ద్వారా తెలివైన వ్యక్తుల పేరు సంపాదించాలన్నారు. ఈ సందర్భంగా, ఈరోజు జిల్లాధికారి కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ బాలికల అండర్ గ్రాడ్యుయేట్, ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్నాను. ముందుగా, రూ. 1.24 కోట్లతో ప్రారంభోత్సవం చేశారు. స్వచ్ఛమైన తాగునీటి యూనిట్ (ఆర్ ఓ ప్లాంట్) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ సభ్యులు రామాంజనేయులు, మించు శ్రీనివాస్, జబ్బార్, కుబేర, కాంగ్రెస్ నాయకులు హొన్నప్ప, సుబ్బరాయుడు, మహ్మద్ భాయ్, భంభం దాదాభాయి, బి.ఎ.ఆర్. వీరశైవ లింగాయత్ మహాసభకు చెందిన సీనా, శివరాజ్, చానల్ శేఖర్, ప్రిన్సిపాల్ సులేఖ, కళాశాల అభివృద్ధి కమిటీ షమీమ్ జోహరా, అభినయ అభిలాష్, త్రివేణి, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2025 దేవదాసీ జనగణన చట్టాన్ని ప్రచురించండి: మాలమ్మ




**బళ్లారి, ఫిబ్రవరి 18 సీమ వార్త:** దేవదాసీ జనగణనలో నిర్దిష్ట గణాంకాలు లేవు. రాష్ట్రంలో 76,000 కంటే ఎక్కువ మంది దేవదాసీలు ఉన్నారు, కానీ జనాభా లెక్కల ప్రకారం కేవలం 22 వేల మంది మాత్రమే ఉన్నారు. ఇంకా, రెండవ సర్వేలో, 46,660 మంది ఉన్నారని ప్రస్తావించబడింది. అయితే, ఇక్కడ కూడా, దేవదాసీలు మరియు వారి కుటుంబాల సరైన జనాభా గణన నిర్వహించబడలేదు, దీని కారణంగా వారి కుటుంబాల పునరావాసం దెబ్బతింటోంది. బడ్జెట్‌కు ముందే 2025 జనగణన చట్టాన్ని ప్రచురించాలని దేవదాసీ విమోచన సంఘం కు చెందిన మాలమ్మ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఈరోజు నగరంలోని పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, ప్రతి జనాభా లెక్కల్లో తప్పుడు లెక్కలు చూపిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు 90,000 మంది దేవదాసీలు ఉన్నారని, కానీ 2.5 నుండి 3 లక్షల మంది దేవదాసీలు వారిపై ఆధారపడి ఉన్నారని అన్నారు. ఈ కుటుంబాల సమగ్రాభివృద్ధి కోసం, ప్రభుత్వం ఎస్ టి పి సి లేదా మరేదైనా పథకం ద్వారా వారి కుటుంబాలకు పునరావాసం కల్పించవచ్చు, కానీ ప్రభుత్వం దేవదాసీలు మరియు వారి కుటుంబాల పట్ల పూర్తి నిర్లక్ష్యం చూపుతోంది. ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వెయ్యి వంద మందికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారు, మిగిలిన వారికి పెన్షన్ లేదు మరియు భూమి ఇవ్వలేదు, ప్రతి దేవదాసీ కుటుంబానికి 5 ఎకరాల సాగునీటి భూమి ఇవ్వాలి మరియు దేవదాసీలకు 5000 పెన్షన్ ఇవ్వాలి. దేవదాసీ కుటుంబానికి వర్క్ పర్మిట్ ఇవ్వాలని మరియు వారికి వివిధ సౌకర్యాలు కల్పించడానికి ఈ పర్మిట్‌ను పరిగణించాలని, ఆధార్ కార్డు, కుల ఆదాయ ధృవీకరణ పత్రంతో సహా ఎటువంటి పత్రాలను అడగవద్దని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా లిబరేషన్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు బసవరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వం పెట్టుబడిదారులకు వేల కోట్ల రూపాయల సబ్సిడీలు అందిస్తోందని, కానీ దేవదాసీలకు 5 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంలో ఈరమ్మ, యు బసవరాజ్, శ్రీ వీరేష్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గుజిరి షాపు యజమానులకు ఎస్ఐ కౌన్సిలింగ్



**సోమందేపల్లి ఫిబ్రవరి 18 సీమ వార్త** : సోమందేపల్లి మండలంలోని గుజిరి షాపు యజమానులు అందరినీ పిలిపించి ఎస్ఐ రమేష్ బాబు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్ఐ వారితో మాట్లాడుతూ ఎండాకాలం వచ్చేసరికి చిల్లర దొంగలు/తాగుబోతులు కేబుల్ వైర్లు, స్టార్టర్ పెట్టెలు మరియు డ్రిప్పు వైర్లు కొంత కొంత మొత్తములో దొంగతనం చేసి వారికి పరిచయం ఉన్న గుజరి అతనికి అమ్మే వారు చేసేది దొంగలు ఎక్కువగా చేస్తుంటారని తెలిపారు. ఇలా రైతులు వాడే కేబుల్ వైర్లు గాని లేదా డ్రిప్ వైరులు, లేదా స్టార్టర్ పెట్టలు గాని ఇలాంటివి ఏ వస్తువైనా కూడా పనికొచ్చే వస్తువులు మీ దగ్గరికి తెచ్చి మీకు అమ్ముతున్నారంటే అలాంటి వ్యక్తులకు సంబంధించిన సమాచారం వెంటనే మాకు తెలియజేయాలని లేని ఎడల అలా చెప్పకుండా మీరు కొని వ్యాపారం చేసుకున్నట్లయితే మా దృష్టికి వస్తే మాకు దొరికినప్పుడు గుజిరి వ్యాపారే ఇంతవరకు రైతుల దగ్గర రైతుల నష్టపోయిన మొత్తం వస్తువులు కూడా వాళ్ళ దగ్గర నుంచి వసూలు చేసి రైతులకు అప్పజెప్పడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ బైక్ ర్యాలీలో పాల్గొన్న టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప



**లేపాక్షి ఫిబ్రవరి సీమా వార్త:** ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో పర్యాటకశాఖ 50వ వసంతాలు పూర్తి చేస్తున్న సందర్భంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సత్య సాయి జిల్లా తరపున, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల తో విజయవాడలో జరుగుతున్న గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ బైక్ ర్యాలీ లో బుధవారం టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప పాల్గొన్నారు. లేపాక్షి పర్యాటక రంగంపై , లేపాక్షి మండల లోని వీరభద్ర స్వామి ఆలయ విశిష్టతను, ప్రాము ఖ్యతను చైర్మన్ లకు క్షుణ్ణంగా వివరించారు. మండ లంలో పర్యాటక రంగం అభివృద్ధికి తనవంతుగా కృషి చేయాలని చైర్మన్ కోరినట్లు డైరెక్టర్ జయప్ప తెలిపారు.

## ఉల్లాసంగా సిద్దేశ్వర స్వామి సిడిమానునోత్సవం

- ఉపవాస దీక్షతో పాల్గొన్న భక్తులు





**అమరాపురం ఫిబ్రవరి 18 సీమవార్త :** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సిడిమానుఉత్సవంలో ఉల్లాసంగా భక్తులు ఉపవాస దీక్షతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తిని దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ మరియు ఆలయ అర్చకులు ఊరేగింపుగా తీసుకొచ్చి సినిమాను సమీపంలో ఉన్న ఉత్సవమంటపంలో ప్రతిష్టాపన చేసి అనంతరం విశేష పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమావతి తో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పురాతన కాలం నుంచి వస్తున్న ఆచారాల ప్రకారం మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో అమరాపురం ఎస్సై వలి భాష, ఏఎస్ఐ లు రామాంజనేయులు, రమణ పోలీస్ సిబ్బందితో భక్తులను సిడిమాను ఎక్కించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుమార్ స్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, జయ కుమార్, సర్పంచ్ తిప్పేస్వామి,తిప్పజ్జా, కృష్ణమూర్తి, ప్రకాష్, ఓంకార్ స్వామి, విజయ్ గౌడ్, గిరీష్, సిద్దేశ్, గొంచి కారు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళకు చికిత్సలు.. కంటి చూపుకై అద్దాలు.

.... పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో... ఉచిత కంటి వైద్య శిబిరం





**గోరంట్ల ఫిబ్రవరి 18 సీమ వార్త:** పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ గోరంట్ల లో కొత్తచెరువు కు చెందిన ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ మరియు ఫ్రాన్సిస్ కోతమా లవిన్ యాక్షన్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఉచిత కంటి ఆపరేషన్ కు 46 మంది, ఇందులో 20 మంది మగవారు, 26 మంది స్త్రీలు సెలెక్ట్ కాగా, ఉచిత కంటి అద్దాలకు 63 మంది అర్హులైనరు. అర్హులైన వారికి ఈ వారంలో అద్దాల పంపిణీ జరుగుతుంది. క్యాటరాక్ట్ సర్జరీకి అర్హులైన వారిని శుక్రవారం బెంగళూరులోని మంజునాథ నేత్రాలయంలో కంటి ఆపరేషన్లు చేపట్టనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి , డాక్టర్ సికిందర్ , అనిల్ కుమార్ , ల్యాబ్ టెక్నీషియన్ మురళి, పి ఆర్ డి ఎస్ స్టాఫ్ అయిన చంద్రాయుడు, భారతి,రవి, హారతి, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు, ఉపాధ్యాయుడు అయిన దేవాంగం జగదీశ్వర్ పాల్గొన్నారు.

## బేతపల్లి దళితులపై దాడి ఘటనపై డిఎస్పీ విచారణ.

గుత్తి సీమ వార్త ఫిబ్రవరి 18. గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి దళిత సామాజిక వర్గానికి చెందిన బోయ గడ్డ నాగరాజు కుటుంబ





సభ్యులపై దాడి చేసి వారికి చెందిన కారు ద్విచక్ర వాహనం ధ్వంసం చేసిన ఘటనపై బుధవారం గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు విచారణ చేపట్టారు. బేతపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు లోకేష్ అదే గ్రామానికి చెందిన కళ్యాణ్ తో చిన్న విషయం ఘర్షణ పడ్డాడు. విషయాన్ని మనసులో పెట్టుకొని కళ్యాణ్తో పాటు మరో ఆరుగురు లోకేష్ తండ్రి బోయగడ్డ నాగరాజు పై విచక్షణ రహితంగా దాడి చేసి ఇంటి ఆవరణంలో ఉన్న కారు ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. సంఘటనపై గుత్తి పోలీసులు ఆరుగురు పై కేసు నమోదు చేయడం జరిగింది. దీంతో బుధవారం ఉదయం గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసులు గుత్తి ఎస్సై సురేష్ ను గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ధ్వంసమైన బోయకొండ నాగరాజు ఇల్లు ఇంటి ఆవరణంలో ఉన్న ధ్వంశమైన కారు ద్విచక్ర వాహనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామంలో కుల వివక్షతకు తావు లేదని ప్రభుత్వాన్ని ఇబ్బందులను అతిక్రమించి ఎవరైనా గ్రామంలో కక్షలను ప్రోత్సహించిన కుల వివక్షత పాటించిన చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు. ఈ సందర్భంగా దళితులు తమకు అగ్రవర్ణాల వారితో ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాల్సిందిగా బాధితులు బోయ గడ్డ నాగరాజు ఆయన భార్య బోయకొండ అరుణాలు పోలీసు అధికారులకు విన్నవించుకున్నారు వారితోపాటు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్ తోపాటు పలువురి ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వృద్ధులకు భోజనం పెడుతున్న ప్రవీణ్ దంపతులు

**దానాలు ఎన్ని ఉన్నా అన్నదానానికి మించిన దానం లేదు**

**సత్తెనపల్లి :** దానాలు ఎన్ని ఉన్నా అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని అన్నం పెట్టడం అంటే ప్రాణం నిలబెట్టడమేనని,వృద్ధుల ఆకలి తీర్చే ప్రయత్నంలో ప్రతివారు భాగస్వాములు కావాలని జన చైతన్య సమితి ప్రతినిధి కొరబండి ప్రవీణ్ అన్నారు. బాపట్లలోని రోమన్ క్యాథలిక్ మిషన్ దేవాలయ విచారణ గురువులు ఫాదర్ పెట్ల మరియ దాసు జన్మదినం సందర్భంగా పెద్దకూరపాడు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో మరియదాసు కుటుంబీకుల సహకారంతో మంగళవారం సత్తెనపల్లిలోని ఆదరణ అనాధ వృద్ధుల శరణాలయంలో అన్నదానాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ వృద్ధుల అనుభవాలను కుటుంబ సభ్యులు తెలుసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏదో ఒక రోజు ప్రతి ఒక్కరు వృద్ధాప్య దశకు చేరుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు. ముందుగా ఫాదర్ మరియదాసు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

**తిరుపతి :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఉదయం 9 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోధ్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది. హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పరస్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు.

## ఔట్ డోర్ మీడియాపై ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం

**తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఔట్ డోర్ మీడియా హోర్డింగ్లకు సంబంధించి చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఔట్ డోర్ మీడియా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల వైఖరిని కనబరచడం, మరియు జీవో నంబర్ 68ని పునరాలోచించడాని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం స్వాగతించింది ఔట్ డోర్ ప్రకటనల పరిశ్రమపై ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఆధారపడిన వేలాది కుటుంబాలకు తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా ఉన్న జీవో నంబర్ 68ని పునరాలోచించడానికి మరియు సమీక్షించడానికి గౌరవ ముఖ్యమంత్రి సంకల్పాన్ని అసోసియేషన్ స్వాగతిస్తోంది. ఈ ప్రభుత్వ ఉత్తర్వును తిరిగి పరిశీలించాలనే నిర్ణయం సమతుల్య అభివృద్ధి, న్యాయమైన నియంత్రణ మరియు అనుబంధ రంగాలలో ఉపాధి రక్షణకు ప్రభుత్వం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం పేర్కొంది. ఔట్ డోర్ మీడియా కేవలం ప్రకటనల వేదిక కాదు ఇది పట్టణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సహకారి, చిన్న మరియు మధ్యతరహా వ్యవస్థాపకులు, ప్రింటింగ్ యూనిట్లు, ఫ్యాబ్రికేషన్ కార్మికులు, రోజువారీ వేతన కార్మికులు మరియు అనేక సేవా రంగాలకు మద్దతు ఇస్తుంది. ఉ.ా. 68 యొక్క నిర్మాణాత్మక పునఃపరిశీలన స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, సమ్మతిని ప్రోత్సహించడానికి మరియు జీవనోపాధికి అంతరాయం కలిగించకుండా క్రమబద్ధమైన నియంత్రణను నిర్ధారించడంలో సహాయపడు తుందని పేర్కొంది..తెలంగాణ ప్రభుత్వానికి ఔట్ డోర్ మీడియా ఎల్లప్పుడూ బాధ్యతాయుతమైన మరియు చేరువయ్యే భాగస్వామిగా నిలుస్తుంది. సంక్షేమ పథకాలు, ప్రజారోగ్య ప్రచారాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు అత్యవసర ప్రకటనల గురించి అవగాహన కల్పించడం నుండి, రాష్ట్రవ్యాప్తంగా మా హోర్డింగ్ల ప్రకటనల ప్రచారాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సందేశాలను సమర్థవంతంగా వ్యాప్తి చేయడంలో మా పరిశ్రమ నిరంతరం మద్దతును అందించింది. అదే సమయంలో, పెండింగ్లో ఉన్న ప్రకటన పన్నులు మరియు బకాయిల వసూలు కోసం ఒక నిర్మాణాత్మక యంత్రాంగాన్ని సులభతరం చేయాలని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం ప్రభుత్వ అధికారులను అభ్యర్థిస్తోంది. పారదర్శకమైన చట్టన్ని ఏర్పాటు చేస్తే, చట్టబద్ధమైన బకాయిలను క్లియర్ చేయడంలో మా సభ్యులు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే ఉన్న నిర్మాణాలను క్రమబద్ధీకరించడం మరియు చట్టబద్ధమైన కార్యకలాపాలను అనుమతించడం వల్ల ఉపాధిని రక్షించడమే కాకుండా రాష్ట్ర ఖజానాకు ఆదాయ ఉత్పత్తిని గణనీయంగా పెంచుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనిక నాయకత్వంలో, చట్టబద్ధమైన పాలన మరియు పట్టణ క్రమశిక్షణను నిర్ధారిస్తూనే పరిశ్రమ-స్నేహపూర్వక విధానాలను తెలంగాణ ప్రోత్సహిస్తూనే ఉంటుందని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము. భాగస్వామ్యం మరియు అభివృద్ధి యొక్క నిజమైన స్ఫూర్తితో సవరించిన మార్గదర్శకాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వంతో పూర్తి సహకారాన్ని అసోసియేషన్ హామీ ఇస్తున్నట్లు తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం పేర్కొంది. చర్చలు మరియు పరస్పర అవగాహన ద్వారా, ఔట్ డోర్ మీడియా కోసం స్థిరమైన మరియు వృద్ధి-ఆధారిత విధాన చట్రాన్ని త్వరలో సాధించవచ్చని తెలంగాణ ఔట్ డోర్ మీడియా యజమానుల సంఘం ఆశాభావం వ్యక్తం చేసింది .

# ధర్మవరం కోర్టులో బాంబు బెదిరింపు కలకలం.

- ఆర్డీఎక్స్ హెచ్చరికతో ధర్మవరం కోర్టు ఖాళీ.
- ధర్మవరం కోర్టులో బాంబు భయం విస్తృత తనిఖీలు.
- బాంబు బెదిరింపు మెసేజ్‌తో కోర్టు కార్యకలాపాలు నిలిపివేత.
- ఆర్డీఎక్స్ అలర్ట్‌తో పోలీసులు అప్రమత్తం.





**ధర్మవరం ఫిబ్రవరి 18, సీమ వార్త:** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం కోర్టుకు బాంబు బెదిరింపు సందేశం వచ్చినట్లు సమాచారం. జిల్లా కోర్టు నుంచి ధర్మవరం కోర్టుకు మెసేజ్ రావడంతో విధుల్లో ఉన్న న్యాయవాదులు భయభ్రాంతులకు గురయ్యారు. కోర్టు కాంప్లెక్స్‌లో ఆర్డీఎక్స్ బాంబు పెట్టినట్లు సందేశంలో పేర్కొనడంతో పాటు, మధ్యాహ్నం 12 గంటలకు బాంబు పేలే అవకాశం ఉందని హెచ్చరిక వచ్చింది. దీంతో వెంటనే కోర్టు ఆవరణలో ఉన్నవారందరినీ ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సమాచారం అందుకున్న న్యాయవాదులు తమ విధులను నిలిపివేసి కోర్టు ప్రాంగణం బయటకు వెళ్లారు. జూనియర్ సివిల్ జడ్జి కార్యాలయ సూపరింటెండెంట్‌కు ఈ బెదిరింపు సందేశం అందినట్లు తెలిసింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కోర్టు ప్రాంగణానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్ల సహాయంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అయితే ఎలాంటి అనుమానాస్పద పేలుడు పదార్థాల ఆధారాలు లభించలేదని వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## సోషల్ మీడియా వ్యామోహంలో పడకండి:

# ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి విద్యార్థులకు పిలుపు







**బళ్లారి, ఫిబ్రవరి18 సీమవార్త :** విద్యార్థులు, యువత సోషల్ మీడియా వ్యామోహంలో పడకుండా చదువుపై దృష్టి సారించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి అన్నారు. బళ్లారిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ బాలికల ప్రీ-యూనివర్సిటీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మరియు సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో మంచి మరియు చెడు రెండూ ఉంటాయి, జ్ఞానాన్ని సంపాదించడానికి దాన్ని ఉపయోగించుకోండి, కానీ చదువుకుని ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే ఈ వయస్సులో, ఉపాధ్యాయులు, గురువులు మరియు పెద్దల మార్గదర్శకత్వాన్ని అనుసరించండి. మీరు ఇతర జిల్లాల్లో చదువుకోవడానికి వెళ్ళినప్పుడు, మీరు మన బళ్లారి గురించి గర్వపడాలి, అదే మీరు నగరాన్ని అభివృద్ధి చేస్తారు, మీ ప్రేమ మరియు ఆశీర్వాదాలతో నేను ఎమ్మెల్యేని, మీ ప్రేమ మరియు ఆశీర్వాదాలు ఉంటే, రాబోయే 40 సంవత్సరాలు నేను ఎమ్మెల్యేగా మీకు సేవ చేస్తాను, మీకు నా మద్దతు ఉంటే, ఎవరు లేదా ఏ శక్తి అడ్డు వచ్చినా, నేను ఆగను. బళ్లారి నగరానికి తాగునీటి సరఫరా కోసం రూ. 1200 కోట్ల ప్రణాళిక రూపొందించబడింది, నగరంలో ప్రాథమిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయబడితే, ఇక్కడ ఐటీ-బీటీ కంపెనీలను ఆకర్షించగలిగితే, స్థానిక ఉపాధి కల్పన సులభం అవుతుందని చెప్పారు. నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల అభివృద్ధికి నేను పూర్తిగా కట్టుబడి ఉన్నాను, భవిష్యత్తులో మన విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత పదవులను పొందడం ద్వారా తెలివైన వ్యక్తుల పేరు సంపాదించాలన్నారు. ఈ సందర్భంగా, ఈరోజు జిల్లాధికారి కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ బాలికల అండర్ గ్రాడ్యుయేట్, ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్నాను. ముందుగా, రూ. 1.24 కోట్లతో ప్రారంభోత్సవం చేశారు. స్వచ్ఛమైన తాగునీటి యూనిట్ (ఆర్ ఓ ప్లాంట్) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ సభ్యులు రామాంజనేయులు, మించు శ్రీనివాస్, జబ్బార్, కుబేర, కాంగ్రెస్ నాయకులు హొన్నప్ప, సుబ్బరాయుడు, మహ్మద్ భాయ్, భంభం దాదాభాయి, బి.ఎ.ఆర్. వీరశైవ లింగాయత్ మహాసభకు చెందిన సీనా, శివరాజ్, చానల్ శేఖర్, ప్రిన్సిపాల్ సులేఖ, కళాశాల అభివృద్ధి కమిటీ షమీమ్ జోహరా, అభినయ అభిలాష్, త్రివేణి, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎప్‌స్టీన్ ఫైల్స్ ఎఫెక్ట్..

# హయత్ హోటల్స్ చైర్మన్ థామస్ ప్రిట్జ్కర్ రాజీనామా




ఎప్‌స్టీన్ ఫైల్స్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చాలామంది ప్రముఖుల పేర్లు ఇందులో బహిర్గతమయ్యాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హయత్ హోటల్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, బిలియనీర్ థామస్ ప్రిట్జ్కర్ పేరుకు కూడా బయటకు వచ్చింది. దీంతో ఆయన తన పదవికి, బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో తనకు ఉన్న సంబంధాలపై వస్తున్న వరుస కథనాల నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా జెఫ్రీ ఎప్‌స్టీన్ అతడి గర్ల్‌ఫ్రెండ్ గిస్లైన్ మాక్స్‌వెల్‌తో పరిచయాలు పెంచుకుని తాను తప్పు చేశానని థామస్ ప్రిట్జ్కర్ అంగీకరించారు. 2008లో జెఫ్రీ ఎప్‌స్టీన్ లైంగిక నేరస్థుడిగా నిర్ధారణ అయిన తర్వాత కూడా అతడితో ప్రిట్జ్కర్ ఈ-మెయిల్ ద్వారా సంభాషణలు జరిపినట్లుగా ఇటీవల బయటపడిన 'ఎప్‌స్టీన్ ఫైల్స్'లో వెల్లడైంది. కాగా, జెఫ్రీ ఎప్‌స్టీన్ బాధితురాలైన వర్జీనియా గిఫ్రే 2016లో ఇచ్చిన ఒక డిపాజిషన్‌లో ప్రిట్జ్కర్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎప్‌స్టీన్ తనను ప్రిట్జ్కర్ వద్దకు పంపించాడని ఆమె పేర్కొన్నారు. అయితే, ఈ లైంగిక వేధింపుల ఆరోపణలను ప్రిట్జ్కర్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూనే ఉన్నారు. రాజీనామా సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెఫ్రీ ఎప్‌స్టీన్, మాక్స్‌వెల్ వల్ల బాధితులకు జరిగిన అన్యాయానికి తాను ఎంతగానో విచారిస్తున్నానని అన్నారు. వారితో సంబంధాలు కొనసాగించినందుకు ఎటువంటి సాకులు చెప్పనని పేర్కొన్నారు. హయత్ హోటల్స్ ప్రయోజనాల దృష్ట్యా తాను అన్ని బాధ్యతల నుంచి తప్పుకుంటున్నానని థామస్ ప్రిట్జ్కర్ స్పష్టం చేశారు.

## మూడో నెలలోనూ పెరిగిన టోకు ధరలు



దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) వరుసగా మూడో నెలలోనూ పెరిగింది. కేంద్ర పరిశ్రమల శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జనవరి నెలలో టోకు ద్రవ్యోల్బణం 1.81 శాతానికి చేరింది. ప్రధానంగా ఆహార పదార్థాలు, ఆహారేతర వస్తువులు, తయారీ రంగ ఉత్పత్తుల ధరలు పెరగడమే ఇందుకు కారణమని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇంతక్రితం డిసెంబర్‌లో డబ్ల్యూపీఐ 0.83 శాతంగా ఉంది. డిసెంబర్‌లో మైనస్ 0.43 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం.. జనవరిలో ఒక్కసారిగా 1.55 శాతానికి ఎగబాకింది. ముఖ్యంగా కూరగాయల ధరలు ఎగిసిపడ్డాయి. డిసెంబర్‌లో మైనస్ 3.50 శాతంగా ఉన్న కూరగాయల ధరలు అమాంతం జనవరిలో 6.78 శాతం ప్రియమయ్యాయి. ప్రాథమిక లోహాలు, వస్త్రాలు, ఇతర తయారీ ఉత్పత్తుల ధరలు పెరగడంతో ఈ విభాగంలో ద్రవ్యోల్బణం 1.82 శాతం నుంచి 2.86 శాతానికి పెరిగింది. అహారేతర వస్తువుల ద్రవ్యోల్బణం జనవరిలో అత్యధికంగా 7.58 శాతానికి ఎగిసింది. ఇంతక్రితం నెలలో ఇది కేవలం 2.95 శాతంగా ఉండటం విశేషం. కాగా.. ఇంధనం, విద్యుత్ రంగం సూచీ మాత్రం డిసెంబర్‌లో మైనస్ 2.31 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం జనవరిలో మరింత తగ్గి మైనస్ 4.01 శాతానికి చేరాయి.

## 'ఎక్స్' సేవల్లో భారీ అంతరాయం..




ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్) సేవలు సాయంత్రం ప్రపంచవ్యాప్తంగా స్తంభించింది. భారత్‌తో పాటు అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో వేలాది మంది వినియోగదారులు తీవ్ర సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నారు. యాప్, వెబ్‌సైట్.. రెండింటిలోనూ ఈ అంతరాయం కలగడంతో యూజర్లు గందరగోళానికి గురయ్యారు. ప్రముఖ వెబ్‌సైట్ 'డౌన్‌డెటెక్టర్' గణాంకాల ప్రకారం.. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6:40 గంటల సమయంలో ఈ సమస్య మొదలైంది. కేవలం కొద్ది నిమిషాల్లోనే 25,000కు పైగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్లాట్‌ఫామ్‌ను యాక్సెస్ చేయడంలోనూ, కొత్త పోస్టులను లోడ్ చేయడంలోనూ సమస్యలు తలెత్తుతున్నట్లు వినియోగదారులు ఫిర్యాదు చేశారు. మరికొందరు లాగిన్ క్రెడెన్షియల్స్ పనిచేయడం లేదని పేర్కొన్నారు. అంతరాయానికి గల ఖచ్చితమైన కారణాలు ఇప్పటి వరకు తెలియరాలేదు. సాంకేతిక సమస్యపై 'ఎక్స్' సంస్థ ప్రతినిధుల నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



## నేను కేవలం కమర్షియల్ బొమ్మలా మిగిలిపోవాలని అనుకోలేదు..

టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలైన నటి రెజీనా కసాండ్రా.. తన నటనతో, చురుకైన మాటలతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. అయితే, కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా వైవిధ్యమైన పాత్రలు చేయాలనే ఉద్దేశంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మకు అక్కడ చేదు అనుభవాలు ఎదురయ్యాయి. 2019లో 'ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసాలగా' సినిమాతో హిందీ తెరకు పరిచయమైన రెజీనా, అక్కడి ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి నిశ్శబ్ద పోరాటం చేస్తూనే ఉంది. తాజాగా.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రెజీనా ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తనకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకుంది. "నేను సౌత్ ఇండియా నుంచి వచ్చాననే కారణంతో నన్ను ఒక మూసలో బంధించారు. నిజానికి చాలామంది ఉత్తరాది వారికంటే నా హిందీ చాలా స్పష్టంగా ఉంటుంది. నేను హిందీ రాయగలను, చదవగలను, అనర్గళంగా మాట్లాడగలను. నా ప్రతి సినిమాకు నేనే సొంతంగా డబ్బింగ్ చెప్పుకుంటాను. అయినప్పటికీ, నన్ను అక్కడ ఒక పరాయి వ్యక్తిలా చూశారు" అని రెజీనా తన ఆవేదన వ్యక్తం చేసింది. కేవలం మాటలతోనే కాకుండా, కొందరు తమ ప్రవర్తనతో కూడా తనను తక్కువ చేసి చూపిస్తూ కించపరిచేవారని, ఇది తన మనసును ఎంతో గాయపరిచిందని ఆమె వాపోయింది. ముఖ్యంగా ఉత్తరాది నటీమణులు దక్షిణాది సినిమాల్లో సులభంగా పాత్రలు దక్కించుకుంటుంటే, దక్షిణాది నటీమణులు మాత్రం హిందీలో పంజాబీ లేదా నార్త్ ఇండియన్ పాత్రలు చేయలేరనే ముద్ర వేయడం అన్యాయమని ఆమె ప్రశ్నించింది.

## నన్ను రాజకీయాల్లోకి లాగొద్దు..



యాక్టర్ త్రిష తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. నాగేంద్రన్ విజయ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ నటి త్రిష పేరును వివాదంలోకి లాగడం తీవ్ర దుమారం రేపింది. విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' పార్టీపై విమర్శలు చేసే క్రమంలో, "విజయ్ ముందుగా త్రిష ఇంటి నుంచి బయటకు వచ్చి రాజకీయాలు చేయాలి" అంటూ నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై నటి త్రిష సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. "గౌరవం లేని ప్రవర్తనను ఎప్పుడూ ప్రశ్నించాలి" అని పేర్కొంటూ ఆమె ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. రాజకీయాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు ఇంత అసభ్యంగా, ఒక మహిళా నటి వ్యక్తిగత జీవితాన్ని కించపరిచేలా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తన పేరును వాడుకోవడం తనను తీవ్రంగా కలచివేసిందని త్రిష ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై రాజకీయ వర్గాల నుంచి కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. డీఎంకే ఎంపీ కనిమొళి, ఇతర మహిళా సంఘాల నేతలు నైనార్ నాగేంద్రన్ తీరును తప్పుబట్టారు. మహిళల పట్ల ఇలాంటి 'గుటర్ పాలిటిక్స్' (నీచ రాజకీయాలు) చేయడం బీజేపీ సంస్కృతికి నిదర్శనమని వారు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కూడా త్రిషకు మద్దతుగా నిలుస్తూ, నాగేంద్రన్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, బీజేపీ శ్రేణులు మాత్రం ఈ వ్యాఖ్యలను ప్రత్యర్థి పార్టీలు కావాలనే వక్రీకరిస్తున్నాయని సమర్థించుకుంటున్నారు.



## హే బల్‌వంత్' లాంటి సినిమా కోసం ఎదురుచూశాను: హీరో సుహాస్

ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి', 'ఈషా' వంటి వరుస విజయాలను అందుకున్న సక్సెస్‌ఫుల్ ద్వయం బన్నీ వాస్, వంశీ నందిపాటి తాజాగా నిర్మించిన చిత్రం 'హే బల్‌వంత్'. గతంలో 'హే భగవాన్'గా ప్రకటించిన ఈ చిత్ర టైటిల్‌ను తాజాగా మార్చారు. నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్లపై గోపీ అచ్చర దర్శకత్వంలో రూపొందిన ఈ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఫిబ్రవరి 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుహాస్ మంగళవారం పాత్రికేయులతో ముచ్చటించి, సినిమా విశేషాలను పంచుకున్నారు.

### టైటిల్ మార్పు వెనుక కారణం

టైటిల్ మార్పు గురించి సుహాస్ స్పందిస్తూ.. 'భగవాన్' అంటే భగవంతుడు అనే అర్థం వస్తుంది. సెన్సార్ సభ్యుల సూచనల మేరకు సినిమా కాన్సెప్ట్‌ను, టైటిల్‌ను పరిగణనలోకి తీసుకుని 'హే బల్‌వంత్'గా మార్చాం. ఇందులో భాగంగా సీనియర్ నటుడు నరేష్ గారి క్యారెక్టర్ పేరును కూడా మార్చడం జరిగింది" అని తెలిపారు. సినిమాలో తన పాత్ర గురించి సుహాస్ వివరిస్తూ.. ఇందులో నేను చిన్నప్పటి నుంచి బిజినెస్ చేయాలని తపించే కుర్రాడిగా కనిపిస్తాను. తన తండ్రి చేసే బిజినెస్‌ను తను టేకాఫ్ చేయాలనుకున్నప్పుడు ఎదురైన పరిణామాలు ఏమిటి? ఆ బిజినెస్ నేపథ్యం ఏంటి? అనే అంశాలను దర్శకుడు చాలా వినోదాత్మకంగా మలిచారు. నా కెరీర్ మొదట్లో షార్ట్ ఫిలింస్‌లో చేసిన తరహా కామెడీ ఈ సినిమాలో మళ్ళీ కనిపిస్తుంది అని సుహాస్ చెప్పారు.

### వేగంగా పూర్తయిన షూటింగ్

నా కెరీర్‌లో ఓకే అయిన వెంటనే షూటింగ్ పూర్తి చేసుకుని, అతి త్వరితగతిన విడుదలకు సిద్ధమైన సినిమా ఇది. తక్కువ వర్కింగ్ డేస్‌లో పూర్తి చేసినప్పటికీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. మళ్ళీ నా కెరీర్‌లో ఇంత ఫాస్ట్‌గా ఒక సినిమా జరుగుతుందా? అనిపించేంత వేగంగా ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యింది అని పేర్కొన్నారు.

### సక్సెస్ పై నమ్మకం

గత సినిమాల ఫలితాలపై స్పందిస్తూ.. విజయం కోసం ఎదురుచూడటం కొంత బాధగా అనిపించినా, వెంటనే తదుపరి సినిమాకు సిద్ధమవుతాను. వరుస సినిమాల తర్వాత కొంచెం గ్యాప్ తీసుకుని, మంచి కథ కోసం వేచి చూసి ఈ సినిమా చేశాను. వంశీ నందిపాటి గారు మాకు ఎంతో ధైర్యాన్ని ఇస్తున్నారు. మా ఆవిడ కూడా సినిమా చూసి, 'నువ్వు చేయాల్సింది ఇలాంటి సినిమాలే' అని మెచ్చుకుంది. ఈ సినిమా నాకు తప్పకుండా విజయాన్ని అందిస్తుందనే నమ్మకం ఉంది అని ధీమా వ్యక్తం చేశారు. తమిళ చిత్రం 'మందాడి'లో తాను మెయిన్ విలన్‌గా నటిస్తున్నట్లు సుహాస్ వెల్లడించారు. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' చూసి ఆ చిత్ర బృందం తనను సంప్రదించారని, ఆ సినిమాలో తన లుక్ చాలా డిఫరెంట్‌గా ఉంటుందని తెలిపారు.



## కొండగట్టు అంజన్నకు అర్జున్ సర్జా ప్రత్యేక పూజలు

తెలంగాణలోని ప్రముఖ హనుమాన్ ఆలయంలో హీరో అర్జున్ సర్జా ప్రత్యేక పూజలు చేశారు. కొండగట్టు అంజన్న ఆలయాన్ని తన కూతురు ఐశ్వర్య అర్జున్‌తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. తాను మొదటిసారి ఈ క్షేత్రానికి వచ్చానని అర్జున్ తెలిపారు. సీతాపయనం మూవీ రిలీజ్ తర్వాత కొండగట్టుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అర్జున్ సర్జా మాట్లాడుతూ.. 'ఆంజనేయస్వామి ఆలయానికి రావడం అంటే నాకు చాలా ఇష్టం. కొండగట్టు చాలా సార్లు విన్నా. అందుకే మొదటిసారి ఇక్కడికి వచ్చా. ఈ ఆలయానికి రావాలని చాలా రోజులుగా అనుకుంటున్నా. సీతాపయనం మూవీ రిలీజ్ సందర్భంగా కొండగట్టుకు రావడం చాలా ఆనందంగా ఉంది. అందరికీ మంచి జరగాలి. సర్వేజనా సుఖినోభవంతు' అని అన్నారు. కాగా.. అర్జున్ సర్జా దర్శకత్వం వహించిన లేటేస్ట్ మూవీ సీతాపయనం. ఈ చిత్రంలో ఆయన కూతురు ఐశ్వర్య అర్జున్ హీరోయన్‌గా మెప్పించింది. ఈ మూవీ ఇటీవలే వాలెంటైన్స్ డే సందర్భంగా థియేటర్లలో రిలీజైంది. ఈ చిత్రంలో అర్జున్ సర్జా కీలక పాత్రలో మెప్పించారు.

## చెక్‌బౌన్స్ కేసులో అమీషా పటేల్.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా క్లారిటీ



ఇప్పటికే చెక్‌బౌన్స్ కేసులో నటుడు రాజ్‌పాల్ యాదవ్ తిహార్ జైలులో ఉన్నాడు. అతడు బెయిల్ మీద జైలు నుంచి విడుదలయ్యేలోపే ఇప్పుడు మరో బాలీవుడ్ నటి వివాదంలో చిక్కుకుంది. ఒకప్పటి స్టార్ హీరోయిన్ అమీషా పటేల్‌పై చెక్ బౌన్స్ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, ఈ అంశంపై ఇన్‌స్టాగ్రామ్ వేదికగా హీరోయిన్ క్లారిటీ ఇచ్చింది. 2017లో నవంబర్ 16న అమీషా పటేల్ మొరాదాబాద్‌లో ఒక పెళ్లి వేడుకలో డాన్స్ చేయాల్సింది. ఇందుకుగాను అడ్వాన్స్‌గా నిర్వాహకుడు పవన్ వర్మ ఆమెకు రూ.14.5 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించాడు. ఆమె కోసం హోటల్ రూం, ఫ్లైట్ టిక్కెట్స్ కూడా బుక్ చేశాడు. అయితే, ఆమె ఈవెంట్‌కు హాజరు కాలేదు. దీంతో నిర్వాహకుడు తనకు జరిగిన నష్టానికి తిరిగి డబ్బులు చెల్లించాల్సిందిగా అమీషాను కోరాడు. దీంతో మధ్యవర్తుల ద్వారా ఇరు పార్టీల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఆమె అతడికి ఆ డబ్బు చెల్లించేందుకు అంగీకరించింది. మొదట రూ.10 లక్షలు నగదు రూపంలో చెల్లించింది. మిగతా రూ.4.5 లక్షలకు చెక్ ఇచ్చింది. కానీ, ఆ చెక్ బౌన్స్ కావడంతో నిర్వాహకుడు వర్మ తిరిగి అమీషాపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ అంశంలో ఇప్పటివరకు ఆమె కోర్టుకు హాజరుకాకపోవడంతో అమీషా పటేల్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీనిపై అమీషా పటేల్.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ఇది చాలా కాలం నాటి కేసు అని ఆమె పేర్కొన్నారు. పవన్ తనపై చేస్తున్న తప్పుడు ఆరోపణల్ని ఎదుర్కొనేందుకు తన న్యాయవాదుల బృందం ప్రయత్నిస్తోందని క్లారిటీ ఇచ్చారు. తను ఈ అంశంలో నిర్వాహకుడికి పూర్తి డబ్బు చెల్లించినట్లు పేర్కొన్నారు. అయితే, ఎవరి వాదనలో నిజం ఉందో మరికొంతకాలం తర్వాత తేలుతుంది.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL 2013/54348 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881